# అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎక్సైజ్ శాఖ సీఐ





**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి చేతులమీదుగా కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ శాఖ సిఐ సీతారామరెడ్డికి పలువురు అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనంతో ఆహ్వానించారు, అనంతరం సీఐ సీతారామిరెడ్డి, హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అగ్ని ప్రమాదాల నివారణకు ఎంతగానో కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు, ప్రజలందరూ కూడా అగ్ని ప్రమాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఏదైనా అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మనోధైర్యంగా ఎదుర్కొంటూ అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు, ఇటీవల బద్వేల్ ప్రాంతంలో జరిగిన అనేక ప్రమాదాలలో అగ్నిమాపక సిబ్బంది నిరంతరాయంగా శ్రమించి ప్రజలకు రక్షణగా నిలబడ్డారన్నారు, ప్రజలందరికీ అగ్ని ప్రమాదాల పట్ల అనేకచోట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలను వారు కొనియాడారు, వేసవి కాలం దృష్ట్యా మంటలు త్వరగా వ్యాపించే అవకాశం ఉన్నందున, గృహాల్లోనూ మరియు వ్యాపార సముదాయాల్లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేవలం వారోత్సవాల సమయంలోనే కాకుండా, ప్రతి రోజూ అగ్నిమాపక నిబంధనలను పాటించడం ద్వారా భారీ ఆస్తి మరియు ప్రాణ నష్టాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కనీస అవగాహన కలిగి ఉండాలని, యువత సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అగ్నిమాపక ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రుడు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలో వారం రోజులు పాటు ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంకులు, అపార్ట్మెంట్లు, గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలు మరియు అనేక చోట్ల అగ్ని ప్రమాదాల వారోత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్స్ సుధాకర్, హరికృష్ణ, డ్రైవర్ ఆపరేటర్స్ జి చెన్నయ్య, పి మాబురెడ్డి, ప్రభాకర్, ఫైర్ మాన్స్ పి సిద్దేశ్వర్, బి శ్రీనివాసులు, పాములేటి నాయక్, హోంగార్డ్స్ బాలయ్య, రాజు, రాజశేఖర్ తోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుస్తులు పంపిణీ



**సుండుపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఎన్టిఆర్ కాలనీ నివాసి ఎపి సిఆర్పిఎఫ్ రాయలసీమ జోన్ అగ్రికల్చర్ అధ్యక్షుడు ఏం అమృ నాయక్ గ్రామంలోని నిరుపేదలు అయన వారికి అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్త బట్టలు పంపిణి చేసారు. అలాగే పింఛలో ఆర్ ఎం పి డాక్టర్ గా పని చేస్తున్న గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఉన్నందున ఎక్కువ గా ఎండలకు తిరగకుండా నీడ పాటున ఉంటూ దప్పికలేకున్నా నీళ్ల ఎక్కువ త్రాగండి అని సూచించారు ఏదన్నా ఇబ్బంది కలిగితే వెంటనే నన్ను సంప్రదించండి ఉచితంగా వైద్యం చేస్తాను అని ఆయన ప్రసంగంలో తెలిపారు అందరూ చదువుకోవాలి ఉన్న స్థాయికి ఎదగాలి ప్రభుత్వము అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పుడు మనం చదువుకొని ప్రయోజకులు కాలాన్నారు.

# కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

కొనిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని మంగళవారం కొత్తపల్లి పంచాయతీ హనుమాన్ జంక్షన్ వద్ద మొదటిరోజు పాదచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆశీస్సులతో ప్రస్తుత వేసవికాలంలో పాదచార్ల దప్పికను దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ధరకే మజ్జిగను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొనిరెడ్డి సుబ్బారెడ్డి, మత్స్య కాలనీ మాజీ వార్డు సభ్యుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి రామనాథుల భాస్కర్, మాజీ కౌన్సిలర్ మునీర్,మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయంతి వేడుకలు



**ముద్దనూరు,ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదిన సందర్భంగా మంగళవారం పట్టణ పరిధిలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతి కొరకు పాటుపడి ఎన్నో ఆటంకాలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి నల్లబల్లే, వేల్పుచర్ల రైతు సేవ కేంద్రాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# ఎస్సీసెల్ అధ్యక్షుడిగా శ్రీనివాసులు

**సిద్ధవటం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



ఎసిసెల్ అధ్యక్షుడిగా నాగదాసరి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు మండల కేంద్రమైన సిద్ధవటం టిడిపి కార్యాలయంలో మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన మండలఎస్సీ సెల్ అధ్యక్షుడుగా నాగదాసరి శ్రీనివాసులు జనరల్ సెక్రెటరీగా భవనాసి,మునయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవి ప్రమాణ స్వీకారం చేశారు టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులుగా శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేయించామని పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలపాలని సూచించారు నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసం కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రమాణ స్వీకారం చేయడం శుభసూచికమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సిద్ధవటం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సిద్ధవటం టిడిపి కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించి రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. అసెంబ్లీ రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాంగ హక్కులు కల్పించిన ఘనత అంబేవద్కర్‌కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ మునిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రతినిధి పార్ల శ్రీనివాసులు,అసెంబ్లీ రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకట సుబ్బారెడ్డి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి పార్ల రాంప్రసాద్ సెక్రెటరీ, ఉప్పల రామకృష్ణ, బూసి కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మునెయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి, జింక శ్రీనివాసులు, ఉక్కడాల శ్రీను, రాజారాం, సుబ్బరాయుడు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కుకై పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

దేశంలో అంటరానితనం నిర్మూలనతో పాటు పెత్తందారులకే ఉన్న ఓటు హక్కును ప్రతి ఒక్కరికి వర్తించేలా పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మల దీన్నే సుధాకర్ మాదిగ కొనియాడారు. మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమైన ఉద్యమాలలో అంటరానితనం పోగొట్టాలని అలాగే ప్రతి ఒక్క మహిళకు ఓటు కూడా కల్పించినటువంటి మహానుభావుడు అంబేద్కర్ అని అప్పట్లో పెత్తందారులకు మాత్రమే ఓటు హక్కు ఉన్న నేపథ్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో పోరాటం చేశారని తెలిపారు రాజ్యాంగం రాత్రింబవళ్లు మేలుకొని అనేకమైన పుస్తకాలు అనేకమైన దేశాల రాజ్యాంగాలు తిరగేసి అందులోని ప్రజలకు ప్రయోజనమైన చట్టాలను పొందుపరిచి రాజ్యాంగం తయారు చేసిన మహానుభావులు అంబేద్కర్ అన్నారు ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకుంటూ చదువుతోనే బాగుపడతామని తెలిపిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అనంతరం ఆయన దళిత నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పూజారి రాజు, తీట్ల రాజేష్, దాసు మద్దిలేటమ్మ, బత్తల సుబ్బరాయుడు, ప్రసాదు, అత్తరాజు, డీలర్ సుధాకర్, సుందరం ఓబులేసు, మహేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 14, ప్రభాత వార్త**

జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరిల ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు, రోగులకు బెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, యావత్ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ఏకైక మహోన్నతమైన నాయకుడు అంబేద్కర్ అని అంటరానితనం పోవాలని, స్వేచ్ఛ సమానత్వంతో, వెనుకబడిన, అణగారిన వర్గాలకు చేయూతనిచ్చిన మహానుభావుడు, భారతదేశ రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నామంటే ఆ మహానుభావుడు పెట్టినటువంటి బిక్షని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు, జై భీమ్ అనే నినాదం ఒక ఉద్యమం, పేద బడుగు బలహీన అణగారిన వర్గాలకు, అండగా ఉంటామని మాల మానాడు చెన్నయ్య వర్గం కడప జిల్లా కమిటీ తరపున తెలియజేసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేరీ అహరోన్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాజేష్, ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షులు రాజా, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జేష్ఠది మధు, జిల్లా కార్యదర్శి దియా వెంకటేష్, అజరయ్య కుమార్, శశి,రాబర్ట్, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ త్యాగం మరువలేనిది..



**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని, ఆయన త్యాగం దేశ ప్రజలు మరువలేరని రాజ్యాంగం ఉన్నన్నాళ్లు ఆయన అందరిలోనూ బ్రతికి ఉంటాడని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వి రమణ అన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వివిధ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో మంగళవారం కడప స్టేట్ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ బస్టాండ్ వరకు భారీ జై భీమ్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పొందిన ఫలాలు వలన ఎంతో మంది చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నిత్య పూజ, రాజన్న డిఈ, అనిల్ కుమార్ డి ఈ, వై రాజశేఖర్ ఏర్పోర్ట్ మేనేజర్, నాగరాజు డిఎఫ్ఓ రిటైర్డ్,బాల రాజశేఖర్, వేణుగోపాల్ ఈ ఈ, గుర్రాలు గోపాల్ రిటైర్డ్ జెడి, డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ దాము,మర్రిపాటి నాగరాజు అగ్రికల్చర్ ఏడి, ప్రవీణ్ కుమార్ అగ్రికల్చరల్ జిల్లా అధికారి, గురు మోహన్ రెడ్డి లెక్చరర్, మాధవరావు రవికుమార్ ప్రిన్సిపల్, శోభన్ కుమార్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

1891 ఏప్రిల్ 14 న యుగపురుషుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించడంతో దేశానికి నవశకం ఆరంభమైందని మాజీ డిప్యూటీ మేయర్ ఆరీపుల్లా అన్నారు. మంగళవారం డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కడప కలెక్టరేట్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. డాక్టర్ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడనీ చెప్పారు. దేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిగా దేశానికి సేవలు అందించారని అన్నారు. డా. అంబేద్కర్ స్ఫూర్తితో పయనించి,ఆయన ఆశయ సాధనకు కృషి చేసినపుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో 28 డివిజన్ టీడీపీ నేత అబ్దుల్లా, టీడీపీ శామీర్, కార్యకర్త ఖదీర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**నందలూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నందలూరులో పలు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వివిధ రాజకీయ, సామాజిక సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించారు. స్థానిక బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయ కర్త అతికారి కృష్ణ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎద్దుల సుబ్బరాయుడు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, ఏద్దల విజయసాగర్, పల్లె సుబ్రహ్మణ్యం, గంధం గంగాధర్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, ఉప్పు శెట్టి సుధీర్, తోట కేదార్నాథ్, గురివిగారి వాసు, కొట్టే శ్రీహరి, తుమ్మది శివకుమార్, జంబు రవీంద్రబాబు, నారపు శెట్టి శివ, మున్వర్ భాష, అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లి రైల్వే కాలనీలో వైఎస్ఆర్సిపి నేత వేల్పుల శైల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయ భాస్కరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు భూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, విజయుడు, బీజేపీ నాయకుడు హిమగిరి యాదవ్, సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ముగం విశ్వనాథ్, మైనార్టీ నాయకుడు సయ్యద్ అమీర్, రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు రామచంద్రయ్య, స్థానిక నాయకులు పులివేల రమణయ్య, శివరాం, వేపగుంట మోసే, రైల్వే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ఎంఆర్సిలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారి శ్రీ ఎల్. నాగయ్య, ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఎన్. శ్రీనివాసులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. మండల యూటీఎఫ్ నాయకుడు శ్రీ జి. కృపానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్ బాబు, డి. మోహన్ రాజు, డి. లక్ష్మీకాంతమ్మ, ఎం. హరినాథ్, ఎస్.ఎండి. షఫీ ఉల్లా, ఎం.వి. రమణ, ఎన్. శామ్యూల్, అల్లం అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**వీరపునాయునిపల్లి ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా వీరపునాయునిపల్లె లో ఉన్న బీది హాస్టల్ నందు బీజేపీ మండల అధ్యక్షులు గంగినేని తులసినాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి అయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు ముప్పె వెంకట్ నాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లోతీ శి అంబేద్కర్రు సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవర చేయలేని వారికి విమర్శల హక్కు లేదు

**పులివెందుల ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

వైసీపీ బలిజ నాయకులపై టీడీపీ బలిజ సంఘం నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పులివెందుల ప్రజల నమ్మకాలను నిలబెట్టలేకపోయిన వైసీపీ నాయకులు ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్నప్పటికీ దేవర నిర్వహించలేక పోతున్నారని అటు వంటి వైసీపీ బలిజ సంఘం నాయకులు మూడు సార్లు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నిమ్మల రామానాయుడిని విమర్శించే స్థాయి లేదని స్పష్టం చేశారు. ముందుగా దేవర కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించి, ఆ తరువాత ఇతరులపై విమర్శలు చేయడం మంచిదని సూచించారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ బలిజ సంఘం నాయకులు, 23వ వార్డు ఇంచార్జ మరియు ఫిజియోథెరపీ డాక్టర్ కొంగనపల్లి వెంకట సాయి కిషోర్, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ, నిమ్మల రామానాయుడు పై అనవసర రాజకీయ ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో లేదని పులివెందులలో దేవర జరపకుండా బలిజ సంఘం నాయకులు పులివెందుల ప్రజల సాంప్రదాయ నమ్మకాలపై తిలోదకాలు పలికినది వాస్తవం కాదని ప్రశ్నించారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి హత్యా రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని వైసీపీ బలిజ సంఘం నాయకులు నమ్మితే ఈ విషయంపై పట్టణంలోని అమ్మవారు అంకాలమ్మ తల్లి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఒకరిని విమర్శించే ముందు మనం విమర్శించడానికి తగిన అర్హత ఉందా లేదా అని ఆలోచించి చేయాల్సి ఉంటుందన్నారు. వివేకానంద రెడ్డి హత్య విషయంలో ఏమి జరిగిందో ప్రతి పిల్లవాడికి తెలుసన్నారు. నిమ్మల రామానాయుడు హత్యా రాజకీయాలలో వైఎస్ కుటుంబ సభ్యులకు భాగం ఉంది అని చెప్పడంలో తప్పేమీ లేదని అందరికీ తెలిసిన విషయమేనన్నారు. నిమ్మల రామానాయుడు ప్రజానాయకుడిగా తన నియోజకవర్గంలో పేరు తెచ్చుకున్నాడని అటువంటి వ్యక్తిని విమర్శించే స్థాయి వైసిపి బలిజ సంఘం నాయకులకు లేదన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ బలిజ సంఘం నేతలు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు,



**మైదుకూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలతో వేడుకలను నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,సామాజక న్యాయ పితామహుడు, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సమానత్వానికి మార్గదర్శి, న్యాయానికి ప్రతీక, అందకారంలో వెలుగు నింపిన వాడని, విద్యతో మార్పు తీసుకొచ్చారని జయంతి సందర్భంగా గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను మన జీవనంలో ఆచరించాలన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఆంధ్ర రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు. ఘనంగా వేడుకలను నిర్వహించిన వారిలో మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్, మండల తహసిల్దార్ రాజసింహ నరేంద్ర, మైదుకూరు ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్, తెలుగుదేశం నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రవేట్ కాలేజీలు, స్కూల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, ఉపాధ్యక్షులు, రాజన్న ,పెంచల్ రెడ్డి, గురు ప్రసాద్, సుజాత, పద్మావతి, లక్ష్మీ , అంజనీ దేవి,సంయుక్త కార్యదర్శులు రామ గుప్తా, తులసమ్మ ,జనార్దనరావు ,సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకుడు బాల సుబ్బయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది యం. శ్రీనివాస కల్యాణ్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎలిషమ్మ, ఎన్జీ ఓ కార్య వర్గ సభ్యులు, టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, సొసైటీ చైర్మన్ మారుతి,పాల మాబు, కౌన్సిలర్ కుర్ర రాధాకృష్ణ, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, ఐతాబాబు ,ధనపాల యుగంధర్ ,తదితర నేతలు, పాల్గొన్నారు.

## బద్వేల్‌లో రేపు

# విద్యుత్ సరఫరా అంతరాయం

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

బద్వేల్ 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ అంతరాయం బద్వేల్, గోపవరం, అట్లూరు మరియు బి.మఠం మండల పరిధిలోని సబ్‌స్టేషన్లకు వర్తిస్తుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. లక్ష్మిపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. కుళాయ్యప్ప వెల్లడించారు. అవసరమైన మరమ్మత్తుల పనులు పూర్తయ్యే వరకు వినియోగదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మానవ హక్కుల సాధన యోధుడు అంబేద్కర్

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**




స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ ఎన్టీ ఆర్ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసించదగిన విషయమని సామాజిక సంస్కర్త ,రాజనీతిజ్ఞుడుగా పేరుగాంచిన అంబేద్కర్ బాల్యంలో సంఘంలోని అస్పృశ్యత వలన ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు.కేవలం విద్య వలననే సమాజంలో మార్పు వస్తుందనే నమ్మకంతో ఉన్నత విద్యలు చదివాడని,కొలంబియా విశ్వవిద్యాలయం,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లలో డాక్టరేట్ పొందారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని,ఎప్పుడు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే విలువలను ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఆనంద్ బాబు, ఎస్టిఓ తిరుపతి స్వామి,డేవిడ్ రాజు, శేఖర్,నోవా,జ్యోతి పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీ....

# యువకుడు మృతి

**పులివెందుల ఏప్రిల్ 14 ప్రభాత వార్త :**

పులివెందుల మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దేరంగుల పృథ్వీ (29) అనే యువకుడు మంగళవారం లారీ బైక్ ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. పులివెందుల పట్టణ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం సమీపంలోనీ ప్రధాన రోడ్డుమీద లారీ ద్విచక్రం వాహనం నడుపుతున్న పృద్వీని ఢీకొనడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించేందుకు 108 కు ఫోన్ చేయగా ఎవరు స్పందించకపోవడం అరగంట సేపు గాయాలైన పృద్వీని ఆసుపత్రికి తరలించేందుకు అవకాశం లేకపోవడంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సరైన సమయానికి ఆసుపత్రికి తరలించి ఉంటే పృద్వీ బ్రతికి ఉండే అవకాశాలు ఉండేవి అయితే 108 అంబులెన్స్ నిరక్ష్యం వలన నూరేళ్లు బ్రతకాల్సిన పృథ్వీ కానరాని లోకాలకు వెళ్లాల్సి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దేరంగుల వేమ నారాయణ కుమారుడు పృథ్వీ బ్రాహ్మణపల్లి గ్రామంలోనే నివసిస్తున్నాడు. ఇతనికి భార్య శైలజ 6 నెలల కుమారుడు మోర్య మోహర్ష్ కలడు. నిండు నూరేళ్లు తోడు ఉండాల్సిన భర్త అకాల మరణం చెందడంతో పృద్వీ భార్య రోదనలు అందరినీ కంచి వేశాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పృథ్వీ మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయం..

యర్రగుంట్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా యర్రగుంట్ల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అమరేశ్వరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటరానితనంతో కుల వివక్షకు గురై ఉన్నత విద్య చదివి, దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ మన అందరికీ ఆదర్శప్రాయులని తహశీల్దార్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ మార్గం ఆదర్శం



పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :

సామాజిక సమానత్వానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మార్గం అందరికీ ఆదర్శం అని బీజేపీ నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పులివెందులలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వై. నవీన్ ఆధ్వర్యంలో పులివెందుల పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, ప్రదీప్ రెడ్డి, కులాయప్ప, తిరుపాల్ రెడ్డి, విష్ణు, రాజశేఖర్, తరుణ్, శివ నారాయణ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అంబేద్కర్ విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన సేవలు అమూల్యమని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే దిశగా ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని, యువత ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఆయన కలలుగన్న సమానత్వ సమాజ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల అధ్యక్షుడు వై. నవీన్ పేర్కొన్నారు.

## మహిళ అనుమానాస్పద కేసులో ముద్దాయి అరెస్టు

కలసపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఎంబడి శ్యామల (43) భర్త యేసయ్య చనిపోయింది అనుమానంతో గ్రామ విఆర్ఓ వెంకటసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. విచారణలో భాగంగా ఎంబడి శ్యామల ఆమె భర్త అయనా వెంబడి యేసయ్య (53) అను అతడు ఆమెను చంపినట్లు నిర్ధారణ చేసి పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో కలసపాడు ఎస్ఐ సుభాన్ ఎంబడించి యేసయ్యను అరెస్టు చేసి కోర్టుకు పంపించడం జరిగింది. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్ఐ సుభాన్ తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 14ప్రభాత వార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కె. రితేష్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయమైన సమసమాజ స్థాపనకే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అణగారిన వర్గాల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్టేట్ ఆర్!!బి డైరెక్టర్ సాధన కారి రంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి , పలువురు మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జైభీమ్ నినాదాలతో బాబాసాహెబ్‌కు జోహార్లు అర్పించారు.

## మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తాం

### విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే తమ లక్ష్యమని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం, కులాయప్ప, అర్బన్ ఏఈఈ మేరీ షర్మిల రాణి, రూరల్ ఏఈఈ శివకుమార్ అన్నారు,ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు, ఎక్కడైనా విద్యుత్ సమస్యలు సంభవిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యార్థం ఇటీవల విద్యుత్ అంతరాయం కొన్ని రోజులుగా ఏర్పడుతుందని ఇందుకు విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు, రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు, అలాగే 132/33కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు బుధవారం ఉదయం 6.00గ. ల నుండి 10.00!. ల వరకు బద్వేల్, గోపవరం, అట్లూరు మరియు బి. మఠం మండల పరిధి లోని సబ్ స్టేషన్ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది అని దీ. లక్ష్మీపతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మైదుకూరు మరియు లీ. కుళ్లాయప్ప డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వారు తెలియచేసారు. కావున ప్రజలు అందరూ సహకరించగలరని వారు కోరారు, అనంతరం యధావిధిగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరుగుతుందని వారు తెలిపారు.

## అంబేద్కర్ 135వ జయంతి

గోపవరం. ఏప్రిల్ 14. ప్రభాతవార్త.

అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని రాచయపేట గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు వనం నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి కడప జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన మహానేత సమానత్వం, న్యాయం కోసం, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ శిరస్మనీయమని అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శమని కొనియాడారు, ఈ కార్యక్రమంలోబద్వేల్ మండల రూరల్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుప్పల నరసింహులు, గోపవరం మండల నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మల్లంకొండ రాజు,బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.



## ప్రత్యేక గ్రామసభ నిర్వహణ



బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాత వార్త

బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలంలోని గోపవరం గ్రామపంచాయతీలో 6 ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి ఎం. శ్రీధర్ అధ్యక్షత వహించగా, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. విజయకుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన అజెండాలో పేర్కొన్న పలు అంశాలపై చర్చించారు. అలాగే 'జలధార–జలహారతి' కార్యక్రమానికి సంబంధించి గ్రామ పటాన్ని రూపొందించి నమూనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు జయలక్ష్మి పట్టణ అధ్యక్షులు నరేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి సమానత్వానికి బాబా సాహెబ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు పట్టణ అధ్యక్షులు నరేంద్ర రావు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి కంబగిరి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు పరమేశ్వర రావు చలపతిరావు మల్లేష్ యాదవ్ గురివిరెడ్డి సంజీవ్ గౌడ్ కార్యదర్శి మోహన్ కృష్ణ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



వేంపల్లె: ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక నాల్గు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే మహిళల చదువు, హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అణుగుణంగా ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షబ్బీర్, వీరభద్ర, వేమకుమార్, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, పూలబక్షు, మాబుషరీఫ, గిరి, కొండయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక దినోత్సవం.



వేంపల్లి: ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వేంపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి శివరామిరెడ్డి అధ్యక్షతన జాతీయ అగ్నిమాపక దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. 1944 ఏప్రిల్ 14వ తేదీన విధి నిర్వహణలో ముంబై నౌకాశ్రయంలో జరిగిన భారీ పేలుడులో అగ్నిప్రమాదంలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది సంస్మరణార్థం భారత ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీని జాతీయ అగ్నిమాపక దినోత్సవం గా ప్రకటించిందని శివరాం రెడ్డి అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుడిసెలు,వాములు అగ్నికి ఆహుతి కావడం తగ్గిపోయాయి. కానీ అరటి తోటలు,మామిడి తోటలు అగ్నికి ఆహుతి కావడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లల్లో, వంటగదుల్లో , కర్మాగారాల్లో పాఠశాలల్లో,ఆసుపత్రులలో,షాపింగ్ మాల్స్ లో,గోడౌన్లలో, గిడ్డంగులలో, బస్సుల్లో అగ్నిప్రమాదాలు సంభవించడం ఎక్కువైందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాల్లో చాలా వాటిని నివారించవచ్చని తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి అగ్నిమాపక సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం పట్ల తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్లోకా పాఠశాల కరెస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, లు ప్రశాంగించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు దిల్ మాంగ్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చాగలేటి వెంకటేశు నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

వేంపల్లి :ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిస్కారం కోసం ఎల్లప్పుడు టీడీపీ ప్రజల వెంట ఉంటుందని కుమ్మరంపల్లి టీడీపీ ఇంచార్జి మాజి ఆర్మీ రెడ్డయ్య పేర్కొన్నారు. మండలం లో నీ కుమ్మరంపల్లి లో మంగళవారం ప్రజల సమస్య ల పరిస్కారం కోసం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మీ సమస్య పరిష్కారం కోసం అటు అధికారుల కు ఇటు రాజకీయ నాయకుల ద్రుష్టి కి తీసుకొని వెళ్లి వెంటనే మీ సమస్య లకు పరిష్కారం చేస్తానన్నారు.. ఈ కార్యక్రమం లో పంచాయతీ ప్రత్యేక అధికారి ఓబుళరెడ్డి, కార్యదర్శి సుధా, టీడీపీ నాయకులు యూనిట్ సభ్యులు జబిల్లా, తదితర ప్రజలు పాల్గొన్నారు..



## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని స్థానిక మైదుకూరురోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ వెలఫర్ కార్పొరేషన్ ఛైర్మన్ వియస్ ముక్తియార్ ,మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, నాయకులు బచ్చల వీరప్రతాప్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, వడ్ల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆచారి,వక్స్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్వామ్మద్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వైయస్ జబీబుల్లా, అధికార ప్రతినిధి ఘంటశాల వెంకటేశ్వర్లు,భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి,జై భీమ్ నాయకులు తలారీ రమేష్,బోనం గురివిరెడ్డి, బీసీ సంఘాల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుండ్లూరు వెంకటరమణ, చెన్నయ్య, ప్రభుకుమార్, జర్మీయా,తలారీ ప్రవీణ్, ప్రమోద్, జాషువా, ధనరాజు, నాగేంద్ర మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముమ్మరంగా కొనసాగుతున్న నైట్ పెట్రోలింగ్



ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్‌హౌస్ (తాళాలు వేసిన ఇళ్లు) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుంచి ఎస్సైలు, సీఐలు, డీఎస్పీల దాకా రాత్రివేళ మరింత అప్రమత్తతతో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారిపై నిఘా ఉంచారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఏటీఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాల వద్ద అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రివేళ దొంగతనాలు, అల్లర్లు, గొడవలు జరగకుండా కారణం లేకుండా రాత్రివేళ తిరిగే ఆకతాయిలపై మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి

జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే , ప్రభుత్వ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప తెదేపా అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తెదేపా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 8వ పోషణ పక్వాడ కార్యక్రమం

### - అంగన్‌వాడీ కార్యకర్త సరోజిని



జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 8వ తేదీ నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు 8వ విడత పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అంగన్‌వాడీలకు కడప జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పీడీ ఆదేశాల మేరకు మంగళవారం జమ్మలమడుగు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జయమ్మ ఆదేశాలతో జమ్మలమడుగు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి సూచనల మేరకు మండలంలోని మోరగుడి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జి.వి.సరోజిని సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి 8వ పోషణ పక్వాడ ప్రారంభ కార్యక్రమం ఉద్దేశాలను తెలిపారు. గర్భవతులు, బాలింతలకు 0 నుంచి 2 సంవత్సరాల పిల్లల తల్లులకు జింక్ ఫుడ్ గురించి మితిమీరిన ఉప్పు, నూనె వాడకం వలన నష్టాల గురించి తెలిపారు. 0 నుంచి 2 సంవత్సరాల లోపు వెయ్యి రోజుల సంరక్షణ కీలకమైందని 80 శాతం మెదడు అభివృద్ధి ఈ వయసులోపే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మాధవి, హెల్పర్ కె.హరీ, హనుమ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి

జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం 135వ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ తరుపున ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ పూలమాలలు వేసి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన బాల్యదశ నుంచే ఎన్నో ఒడిదుడుకులు, సమస్యలు ఎదుర్కొని ఆశయ సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో ప్రతి ఒక్కరూ సమాన హక్కులు కలిగి సమానంగా జీవించాలని అందుకోసం గొప్ప రాజ్యాంగం రూపొందించి భారతదేశ జాతికి అంకితం చేశారన్నారు. ఈయన భారతదేశ ముద్దుబిడ్డ అని కొనియాడారు. పట్టణంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ బాబ్జీ సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాలల కోసం భారత రాజ్యాంగం ప్రవేశికకు సంబంధించిన జనవిజ్ఞాన వేదిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.ఎల్.నారాయణరెడ్డి, గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, టీచర్ అమీర్, గ్రంథాలయ లైబ్రేరియన్ బాబ్జీ, రోటరీ సభ్యులు శ్రీనివాసులు, సుధాకర్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలు

పెండ్లిమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శోభన్ బాబు, ఎంపీడీవో జగన్ మోహన్‌రెడ్డిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు అన్ని కార్యాలయాల్లో నిర్వహించారు. ఎంఈవో సుజాత, కస్తూర్బా ప్రిన్సిపల్ సరస్వతి, పోలీసు సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, జైబీబ్ సేవా సమితి అధ్యక్షులు రాజు, చిన్నరాముడు, దేవీపుత్రుడు, వెంకట సుబ్బయ్య, లారెన్స్, దళిత సంఘాలు కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల ఓబయ్య, బీజేపీ మండల అధ్యక్షులు గౌతంరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ఎస్పీ గంగిరెడ్డి, దళిత హక్కుల సమితి పోరాటం చెన్నయ్య, సీపీఐ గాలి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి కుమార్ కు ఘన సన్మానం



బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన డాక్టర్ క్రాంతి కుమార్ ను మంగళవారం సాయంకాలం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పించనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య తో పాటు పలువురు శాలువా పూలమాలలతో పలువురు ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య గౌరవ సలహాదారు ధనుంజయ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సింగసాని రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులు రామసుబ్బయ్య, ముండ్లపాటి పిచ్చయ్య,ఆనందరావు, కొప్పు శ్రీరాములు, శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, బాల ఓబయ్య, శ్రీరాములు, ఒక రామయ్య, సుబ్బరాయుడు, కొండయ్య, రామసుబ్బయ్య, తోపాటు పలువురు మాట్లాడుతూ దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్ శ్రీదివ్య హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య తేజాలు బద్వేల్ పట్టణంలో అనేక సంవత్సరాలగా నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారి సేవలు మరువలేనివన్నారు, అనంతరం నూతన కమిటీగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ క్రాంతికుమార్, జహంగీర్ భాషాలకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది పలువురు పించనర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు,తదితరులు పాల్గొని క్రాంతికుమార్ ఘనంగా సన్మానించారు, అలాగే విద్యావేత్త సి,వి నాగేశ్వరరావు డాక్టర్ క్రాంతి కుమార్ ను మంగళవారం ఉదయం స్థానిక దివ్య హాస్పిటల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## పేద వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

దువ్వూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తాసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుంగా బంగ్లాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుత 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకుంటున్నామని, ఆయన రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మిగిలారన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రతాప్ నాయుడు, ఆశీర్వాదం, మాచయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాహనం బోల్తా - డ్రైవర్ సురక్షితం

బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాత వార్త

బద్వేల్ బైపాస్ రోడ్డులో 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వాహనం తీవ్రంగా దెబ్బ తిన్నప్పటికీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



బద్వేలు అర్బన్ , ఏప్రిల్ 14 , ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని నెల్లూరు రోడ్డులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారిని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య వంటి విలువలను సమాజానికి అందించి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే అంటరానితనం నిర్మూలనకు, వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,అరవ శ్రీనివాసులురెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,ఓబుల రెడ్డి రమణ రెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, బోవిళ్ళ నరసింహారెడ్డి, గోపిరెడ్డి పఠాన్ మోలాలి, చంద్రగిరి ప్రహ్లాద్ రెడ్డి, సివి నాగేశ్వరరావు, రమణారెడ్డి,సిమెంట్ సుబ్బారెడ్డి, గంగిపోగు నరసింహులు,గురుప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు, కోటపాటి పెంచలయ్య, రహమతుల్లా మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాళ్లపల్లి గిరి, గాజులపల్లి రవి, ప్రసాదు, గులాం గౌస్, పీరా, కమల్ భాష, చాంద్ బాషా, మొగల్ జిలాని, పగిడి సందీప్, అన్నపురెడ్డి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్..

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసిన డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ సిపిఐ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎంఆర్ పి ఎస్ సీనియర్ నాయకుడు నారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పెద్దుల పల్లి ప్రభాకర్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, బి జె పి నాయకులు ఈశ్వరయ్య, రెవిన్యూ సిబ్బంది ఖాసిం పీరా, అంద్రు నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ తరచుగా ఒక ప్రాంతీయ నేతగానే పరిమితం చేయబడ్డారు, కానీ వాస్తవానికి ఆయన ఆధునిక భారతదేశ నైతిక మరియు రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన రూపశిల్పి. అంబేద్కర్‌కు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

# గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు ఆలయాలు

ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు ఆలయాలని, చిన్నప్పుడు మా అమ్మ నాకు గ్రంథాలయాన్ని పరిచయం చేసిందని గ్రంథాలయాలకు వెళ్లి పాఠకుడిగా మారటంవల్లనే ఈ ఉద్యోగానికి తాను ఎంపికయ్యానని ప్రొద్దుటూరు ఏఎస్పి విభు కృష్ణ పేర్కొన్నారు. 11వందల 11మంది విద్యార్థిని విద్యార్థులకు 55,550 రూపాయలు గ్రంథాలయ సభ్యత్వ రుసుము చెల్లించి గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం కల్పిస్తున్న సందర్భంగా మంగళవారం ఉదయం రెడ్ల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని పెంచే కథల పుస్తకాలు,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన సమాచారం అందించే గ్రంథాలు, ఎందరో స్ఫూర్తి ప్రదాతల జీవిత చరిత్రలు గ్రంథాలయాల్లో లభిస్తాయని, వాటిని చదివి జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. వందలమంది విద్యార్థులకు శాశ్వత సభ్యత్వం కల్పించడం స్ఫూర్తి దాయకమని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గజ్జల వెంకటేశ్వరరెడ్డిని ఆయన అభినందించారు. కడప జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భాను ప్రకాష్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, విలువలను, దేశభక్తిని, జ్ఞానాన్ని పెంచే గ్రంథాలు లభిస్తాయని, ఈ కార్యక్రమం ఎంతో ఉన్నతమైనదని,గజ్జల వెంకటేశ్వరరెడ్డి కల్పించిన శాశ్వత సభ్యత్వం అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత డికె చదువులబాబు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఎందరో మహానుభావుల జ్ఞాన సంపద పుస్తకాల రూపంలో ఉంటుందని, ఒక నిశ్శబ్దమైనటువంటి జ్ఞానబండా గారం గ్రంథాలయమని, లోక జ్ఞానాన్ని,మంచి చెడు విచక్షణ శక్తి ని,పెంచి,.మన జీవన ప్రయాణంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలో, ఏవిలువలతో సమాజంలో జీవించాలో పుస్తకాలు నేర్పుతాయన్నారు. ప్రముఖ అడ్వకేట్ మార్తల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు అద్భుతమైన, ఉపయుక్తమైన వనరులని,మంచి పుస్తకాలతో స్నేహం చేసిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు.ఈ సందర్భంగా గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అమెరికాలో నివాసం ఉంటున్న మూల శ్రీకాంత్ రెడ్డి, సుమంత్ రెడ్డి సోదరులు తనకు సహకరించారని,అలాగే రెడ్ల కళ్యాణ మండపం పాలకమండలి సభ్యులు, సిబిఐటి చైర్మన్ జయ చంద్రారెడ్డి, రాయలసీమ ఆర్ఎఫ్ఓ మంచాల భూపాల్ రెడ్డి, ఈటీవీ భాస్కర్, సోమిశెట్టి బాల మురళీనాథరెడ్డి, కల్లూరు గండ్లూరు శ్రీధర శర్మ, ఆర్టిడి కళాశాల కరస్పాండెంట్ తరుణేందు కుమార్, సుంకు కిషోర్ ల సౌజన్యం తో గ్రంథాలయ అధికారిణి తిరుపతమ్మ,వ్యాఖ్యాతలు ప్రభు కుమార్, కోనేటి సుధాకర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల సంపూర్ణ సహకారంతో సిబిఐటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగార్జున,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, నోవా రోటరాక్టర్స్ సానాల ఫణీంద్ర కుమార్, డీకే రవీంద్ర, గుర్రం శ్రీకాంత్, వెంకటస్వామి, బాబ్జి, ప్రతాపుడు, సహకారం అందించారని పేర్కొన్నారు.పదకొండు వందల పదకొండు మంది విద్యార్థులకు 11గంటల11నిమిషాలకుగ్రంథాలయ శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, శ్రీధరశర్మ, దొంతు మురళీ నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ తిరుపతమ్మ, ప్రభుకుమార్, కోనేటి సుధాకర్ రెడ్డి, దొంతు మురళి, బాలాజీ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1, 2, 3 యూనిట్ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు భావితరాలకు మార్గదర్శకమని విద్యార్థులకు వివరించారు. చరిత్ర అధ్యాపకులు టి. రామచంద్రయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన"ది ప్రాబ్లంస్ ఆఫ్ రూపీ " పుస్తకం భారత ఆర్థిక వ్యవస్థకు పునాది వేసి రిజర్వ్ బ్యాంక్ స్థాపనకు దోహదపడిందని పేర్కొన్నారు. విద్యార్థులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి దేశ పురోగతికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఎస్. బాలయ్య, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఆర్. ప్రేమ్ కుమార్, పి. రత్నమయ్య, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు వీరజవాన్లకు నివాళులు





మైదుకూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నందు అగ్ని ప్రమాదంలో అమరులైనటువంటి వీర జవాన్ల కోసం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్ అన్వర్ భాష ఆధ్వర్యంలో సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి వాళ్లకు నివాళులు అర్పించడం అయినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మైదుకూరు తహశీల్దార్ రాజసింహా నరేంద్ర మరియు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి తర్వాత అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను మరియు వాల్ పోస్టర్లు విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమానికి హాజరైన గురుకుల పాఠశాల విద్యార్థులకు అగ్నిప్రమాదాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది సత్యరాజు, వీరభద్రారెడ్డి, పవన్, లింగమయ్య, గౌస్, సతీష్ మోహన్, శ్రీనివాసులు రెడ్డి, క్రిష్ణ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతజాతిని జాగృతపరచిన ఆదర్శమూర్తి అంబేద్కర్



సుండుపల్లె, ఏప్రిల్ 14,ప్రభాతవార్త :

అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి. రమేష్ నాయుడు తెలియజేసాడు. లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి ,మహోన్నత వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థిక వేత్త, సామాజిక శాస్త్రజ్ఞుడు, చరిత్ర కారుడు, రాజనీతి కోవిదుడుగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. మహనీయులైన జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డా బి ఆర్ అంబేద్కర్ లు ఏప్రిల్ మాసంలో జన్మించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నారన్నారు. బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి, వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. మండల వై సి పి నాయకులు అంబేద్కర్ మరియు మహాత్మా పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏంఆర్పిఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ఆదర్శ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధి దిశగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న పలు పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఏ. చంద్రమోహన్ మరియు మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి సంయుక్తంగా పర్యవేక్షణ చేపట్టారు.ఈ సందర్భంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం, ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను అధికారులు నిశితంగా పరిశీలించారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న స్ట్రీట్ లైట్లకు సంబంధించిన విద్యుత్ స్తంభాలను తనిఖీ చేసి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గుత్తేదారులు, సిబ్బందిని ఆదేశించారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని అధికారులు తెలిపారు.

## న్యాయవాద సంఘ ఆధ్వర్యములో అంబేద్కర్ జయంతి వేడుకలు

బద్వేలు లీగల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బద్వేలు న్యాయవాద సంఘం ఆధ్వర్యములో స్థానిక న్యాయస్థాన ప్రాంగణములో బార్ అసోసియేషన్ కార్యాలయములో బద్వేలు న్యాయవాద సంఘం అధ్యక్షుడు డి.బహ్మారెడ్డి ఆధ్వర్యములో, న్యాయవాద మిత్రులు సమక్షములో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ గొప్ప సామాజిక సంస్కర్త, న్యాయవాది, ఆర్థిక వేత్త, అంటరానితనం, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని దళితులు, బాధిత, పీడిత, బలహీన వర్గాలు, అణగారిన వర్గాలు, మహిళలు,కార్మికులు బడుగు వర్గాల హక్కుల కొరకు తన జీవితాన్ని అంకితం చేశారని ఈతనిని మనము ఆదర్శంగా తీసుకుని భావితరాల భవిష్యత్తుకు బాటలువేసి పలువిధాలుగా పాటుపడాలని మరియు ఆయన ఆధునిక భారత నిర్మాణములో కీలకపాత్ర పోషించి సమానత్వము, సామాజిక న్యాయము కొరకు నిరంతరము శ్రమించారని అంబేద్కర్ జీవితం సామాన్య స్థితి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన స్ఫూర్తిదాయక ప్రస్థానము అన్నారు. ఆయన సేవలను స్మరణకు తెచ్చుకుంటూ ఆయన అడుగుజాడలలో మనమందరమూ నడుస్తూ, సమాజ సేవ చేస్తూ దేశాభ్యున్నతికై మనవంతు పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి బద్వేలు న్యాయవాద సంఘ జనరల్ సెక్రటరీ ఎస్.రమణారెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్.ఆర్. వర్మ, న్యాయవాద మిత్రులు జి.జె.ప్రభాకర్ తదితర ప్రముఖ న్యాయవాదులు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేశారు.



## అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది



ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త

దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి కొనియాడారు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. అలాగే భారత దేశ రాజ్యాంగ నిర్మాతగా ఆయన కృషి మరువలేనిదని సందర్భంగా ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ రాష్ట్ర ఉపర కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసచారి కడప పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వైఎస్ జబీవుల్లా దళిత నాయకులు తలారి రమేష్ బోసం గురువు రెడ్డి ఎర్రన్న డేవిడ్ ఏసోబు బాలయ్య సుబ్బరాయుడు మరియు డీలర్ కాచన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శం అంబేద్కర్ రాజ్యాంగం

టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ప్రజల హక్కులకోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికే ఆదర్శమని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.డా. బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. మంగళవారం రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ అండ్ బి అతిథి గృహం అంబేద్కర్ వద్దనున్న విగ్రహాలకు జగన్మోహన్ రాజు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. చమర్తి మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు,బడుగు బలహీన వర్గాలు,మహిళా సాధికారతకు అంబేద్కర్ కృషి చేశారని జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు తో పాటు కాంగ్రెస్, బిజెపి, జనసేన, మీద దళిత సంఘాలు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ నివాళులర్పించిన ఏపీ ఎన్జీవోస్ నేతలు



కడప కార్పొరేషన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఏపీ ఎన్జీవోస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు తాగుతామని ఏపీ ఎన్జీవోస్ కడప జిల్లా అధ్యక్షులు, జెఏసి చైర్మన్ బి. శ్రీనివాసులు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్135వ జయంతి సందర్భంగా కడప జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు చేసి నివాళులర్పించారు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ పద్మనాభరావు జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటి అధ్యక్షులు వెంకటరెడ్డి సిటీ ప్రెసిడెంట్ చిన్నయ్య సెక్రటరీ సాంబశివరావు, ఏపీ ఎన్జీవోస్ కడప జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా, సిటీ,మహిళా విభాగం ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్గదర్శకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాత వార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉపాధ్యాయ సేవా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడన్నారు. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జ్ఞానం, న్యాయం, సమానత్వానికి ప్రతీక అయిన అంబేద్కర్ ఆలోచనలు మన జీవి తాలకు మార్గదర్శకం కావాలన్నారు. ఉపాధ్యాయులు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్యుకేట్, అజిటేట్, ఆర్గనైజ్ అనే నినాదంతో మన సమాజాన్ని ముందుకు నడిపించిన ఆ మహనీయుడికి వందనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు భాస్కర్ రెడ్డి, ఎస్ఎల్టిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, రాష్ట్ర కోశాధికారి బోగా గంగాధర్, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, వ్యాయామ అధ్యాప కులు డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, శ్రీనివాసుల రెడ్డి, సంస్కృత అధ్యాపకులు రమణ, వారాధి మధు, షేక్షా వల్లి, కెపి ఓబులెడ్డి పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి అంబేద్కర్



చాపాడు. ఏప్రిల్ 14. ప్రభాతవార్త :

రాజ్యాంగ నిర్మాత, సంఘసంస్కర్త, ఆర్థికవేత్త,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ అని పలువురుప్రముఖులు కొనియాడారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంనందు135 జయంతివేడుకలు ఎమ్మార్పీఎస్, నాయకుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయనచిత్రపటానికి పూలమాలలువేసిఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాల్యంలో తీవ్ర కులవివక్ష ఎదుర్కొని అపార విద్యభ్యాసంతో ఉన్నత స్థానానికి ఎదుగుదటతోపాటు, తంత్ర భారతదేశానికి మొదటి న్యాయ మంత్రిగా పనిచేస్తూ అంటరానితనం నిర్మూలనకు దళితహక్కుల కోసం పోరాడిన గొప్ప మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఏవో రామానుజనమ్, ఎమ్ ఆర్, పీ,ఎస్, రాష్ట్ర కార్యదర్శి, బీ, ఎస్,కర్ణమాదిగ,జిల్లా అధ్యక్షుడుతప్పేటశివప్రసాద్, భాస్కర్, వెంకటసుబ్బయ్య చిన్న పుల్లయ్య, ఉదయ్‌కుమార్, సత్య పాల్గొన్నారు.

## నీటి యాజమాన్య పద్ధతితో
# భూగర్భ జలాలు పెంచుదాం



రాజుపాళెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

రాబోవు తరాల కోసం ముందు చూపుతో నీటి వనరులను సంరక్షించుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో మంగళవారం జలదార జల హారతి అనే కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు నిర్వహించి, నీటి యాజమాన్య పద్ధతులు పాటించి భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఎంపీడీవో అన్నారు. గ్రామంలోని కుంటలు, చెక్ డ్యామ్ లలో పూడిక తీసి, వంకల్లో వాగుల్లో నీటి యాజమాన్యం పనులు చేపట్టి, వర్షం నీరు వృధాను అరికట్టాలి అంటే 100రోజులు ప్రణాళిక చేపట్టి పనులు చేసుకుందాం అన్నారు. గ్రామం పరిసరాల లో నీటి వనరుల వివరాలు, చేపట్టే పనులు ఎక్కడ అవసరం అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కిమిటి చైర్మన్ డి. రామచంద్రారెడ్డి అవసరం అయ్యే పనులను అధికారులకు తెలిపారు. త్రాగునీటి సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. గ్రామంలోని నీటి వనరుల ప్రదేశాలు, ముగ్గు ద్వారా గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐ ఇంజనీర్ చంద్ర కిరణ్ కుమార్ రెడ్డి, ఏవో శివరామకృష్ణారెడ్డి, పశు వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి, ఏపీవో వసంత కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ గౌతమి, డిప్యూటీ ఎంపీడీవోలు షాకీర్ అలీ ఖాన్, ప్రతాప్, ఏఇ ప్రకాష్, పలు శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి
## సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి



నందలూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి సిబ్బందికి సూచించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ ఆరవ పల్లెలో ఉన్న ఆర్‌బి అతిథి గృహం ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధం, విద్యుత్ సదుపాయాలు, జమాఖర్చుల వివరాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరు, పంచాయతీలోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆయన సూచించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట డి ఎల్ డి ఓ రాధాకృష్ణ, ఈఓఆర్డి మాల్యాద్రి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె. రితేష్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్ దేశానికి దిక్సూచి వంటివారని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య వంటి విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని రితేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి, బిజివేముల రామచంద్రారెడ్డి, చిన్ని సుబ్బారావు, శివయ్య స్వామి, నరసింహనాయుడు, కనుముర్లపూడి ప్రసాద్, బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ప్రశాంత్, వెంకటసుబ్బయ్య, మజారి చెన్నయ్య, సింగరయ్య, వెంకటాద్రి, వెంకటసుబ్బయ్య, మజ్జారి వెంకటసుబ్బయ్య, యానాదిరెడ్డి, వంకెల సుబ్బరాయుడు, వంకెల శీను, అబ్రహం, ఐజయ్య మరియు ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

రాజుపాళెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాణ దాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం దగ్గర గల అంబేద్కర్ విగ్రహంనకు దళిత నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

కలసపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతిని పుష్కరించమని అంబేద్కర్ ఆశయాల సాధన కమిటీ సభ్యు లు ఘనంగా అంబేద్కర్ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్ ఐ శుభాన్ బాషా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతిని కొనియాడారు. అనంతరం అంబేద్కర్ 135 జయంతి కేకును కట్ చేసి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు దాసరి జాన్ బాబు, యేసు రత్నం, పసుపు అంబేద్కర్ గుడిమల్ సన్నీ, పగిడి థామస్ అమర్, సల్మాన్ ఓబులేసు, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.